క్లుప్తంగా

ఎన్నిక



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా చొక్కం రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌లో ముదిరాజ్ కుల సభ్యుల ఆధ్వర్యంలో మత్స్య సొసైటీ డైరెక్టర్‌లు నారబోయిన మల్లేష్, నీల యాదగిరి, గౌరవ సలహాదారుడు పర్శ రాజు ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గ్రామ అధ్యక్షుడిగా చొక్కం రాములు, ఉపాధ్యక్షుడిగా పండుగ భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా నారబోయిన గోపాల్, కోశాధికారిగా పండుగ రమేష్, సభ్యులుగా పండుగ శ్రీనివాస్, నారబోయిన వెంకటయ్య, తిరుపతి, రాజు, మహేష్, బుజంగం, రాజు, ఎల్లస్వామి, పరశురాములు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు నీల రాజు, సభ్యులు తిరుపతి, సాంబరాజు, అశోక్, అనీల్, నర్సింహులు, సతీష్, రంజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి గ్రామ శివారులో పేకాట అడుతున్న వారిని గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ దామోదర్‌రెడ్డి తలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు గ్రామ శివారులులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు సీఐ దామేదర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై రాజేశ్ దాడులు నిర్వహించి ఐదుగురు పేకాటరాయుళ్ల అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ.5,690 నగదు, 5 సెల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గంజాయి తరలిస్తున్న యువకుడి రిమాండ్




నిందితుడి అరెస్ట్ చూపుతున్న ఎస్సై నరేశ్

రఘునాథపల్లి: ఒడిశాకు చెందిన యువకుడు గంజాయి తరలిస్తుండగా పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి గురువారం తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా కుసుంగుడి గ్రామానికి చెందిన కణ్ణాయి కుసులియా హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో బార్ అండ్ రెస్టారెంట్‌లో పని చేస్తున్నాడు. కొన్నాళ్లుగా ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తూ విక్రయిస్తున్నాడు. ఒడిశా నుంచి రైలులో గంజాయి తరలిస్తుండగా జనగామలో పోలీసులు తనిఖీ చేస్తారని, గురువారం రఘునాథపల్లి రైల్వే స్టేషన్‌లో రైలు దిగాడు. రైలు దిగి బ్యాగుతో ఉన్నత పాఠశాల ముందు నుంచి కాలినడకన వస్తుండగా అనుమానస్పద స్థితిలో ఉన్న కణ్ణాయి కుసులియాను ఎస్సై దూదిమెట్ల నరేశ్ సిబ్బందితో తనిఖీ చేయగా అతని వద్ద రూ 2,07,500 విలువైన 4,150 కేజీల గంజాయి లభించింది. దీంతో యువకుడిని అరెస్ట్ చేసి సెల్‌ఫోన్, గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

రోడ్డు నిబంధనలు విస్మరిస్తే జైలు పాలవుతారు

దేవరుప్పుల: ప్రమాదాల నివారణ కోసం పాటించాల్సిన రోడ్డు నిబంధనలను వాహనదారులు విస్మరిస్తే జైలు పాలవుతారని ఎస్సై ఊర సృజన్‌కుమార్ హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లికి చెందిన మంగపండ్ల లింగస్వామి ఇటీవల మద్యం తాగి వాహనం నడుపగా కేసు నమోదైంది. ఈ విషయమై గురువారం జనగామ కోర్టులో హాజరు పర్చగా సదరు వ్యక్తికి రూ.2,500 జరిమానాతోపాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

డప్పుల అందజేత



డప్పులు అందజేస్తున్న భాస్కర్

పాలకుర్తి: మండలంలోని ఈరవెన్ను గ్రామంలో 60 డప్పులను పీఏసీఎస్ మాజీ చైర్మన్ భాస్కర్ తండ్రి కొమురయ్య స్మారకార్థం గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబాబు, సత్తన్న, బిర్రు సోమేశ్వర్, గోనె అశోక్ రెడ్డి, గోనె మహేందర్ రెడ్డి, కూస మహేందర్, సురేష్, రాజు పాల్గొన్నారు.

బస్సుల రద్దుతో ఇబ్బందులు

- ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న పరిస్థితి



బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

తరిగొప్పుల: గానుగుపహాడ్ వాగు(బ్రిడ్జి) కల్వర్టు వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోవడంతో హుస్నాబాద్ డిపో బస్సుల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరిగొప్పుల–జనగామ మార్గంలో గానుగుపహాడ్ క్రాస్ సమీపంలో కల్వర్టు వద్ద బ్రిడ్జి నిర్మాణం పనులు గత కొంత కాలంగా అసంపూర్తిగా మిగిలిపోవడంతో తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు అదికాస్తా కొట్టుకుపోయింది. దీంతో వాహనాలను గానుగుపహాడ్ గ్రామం నుంచి దారిమళ్లించారు. కాగా, తమ గ్రామంగుండా భారీ వాహనాలు రాకపోకలతో చాలా ఏళ్లకాలం నాటి బ్రిడ్జి ధ్వంసం అవుతుందని ఆ ఊరి గ్రామస్తులు భారీ వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. దీంతో హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సులను నర్మెట వరకు మాత్రమే నడుపుతున్నారు. దీంతో నిత్యం మండలకేంద్రం నుంచి వందల సంఖ్యలో జనగామ వెళ్లే ప్రయాణికులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్సుల కోసం పడిగాపులు కాయాల్సివస్తోంది. జనగామ డిపోకు చెందిన బస్సు సర్వీసులు నడుస్తున్నప్పటికీ ప్రయాణికులకు సరైన సమయంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేసేది లేక విద్యార్థులు, ప్రయాణికులు ప్రైవేటు క్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ తీసుకొని బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు.

ఆస్పత్రికి పోదామంటే రెండు బస్సులు మారాలి



మా కూతురుకు రెండు మూడు రోజుల నుంచి జ్వరం వస్తుండడంతో జనగామ ఆస్పత్రికి తీసుకుపోవడానికి మండలకేంద్రంలో బస్సు కోసం రెండు గంటలు వేచిచూశాను. జనగామ పోయే వరకు రెండు బస్సులు మారాల్సి వచ్చింది. జనగామకు పోయే లోపు మూడుసార్లు వాంతులు చేసుకుంది. హుస్నాబాద్ డిపో బస్సులు నర్మెట వరకే నడుస్తున్నాయి. దీంతో జనగామకు పోయేందుకు తీవ్ర ఇబ్బంది పడ్డాను.

\- సుంకరి దివ్య, ప్రయాణికురాలు

ఏ రంగంలో రాణించాలన్నా విద్యే కీలకం



క్రీడా యూనిఫామ్‌లు పంపిణీ చేస్తున్న లయన్స్ ప్రతినిధులు

దేవరుప్పుల: ఆధునిక సాంకేతిక యుగంలో ఏ రంగంలో రాణించాలన్నా విద్యే కీలకమని లయన్స్ క్లబ్ ఆబాద్ పూర్వ గవర్నర్ కన్న పరశురాములు అన్నారు. గురువారం మండలంలోని పెద్దమడూరు హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆబాద్ జనగామ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడాయూనిఫామ్‌లను పంపిణీ చేశారు. హెచ్‌ఎం అశోక్, ఉపాధ్యాయులు బెహరా రవికాంత్, శివ ప్రసాద్, శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, అంజనేయులు, పాండ్య, శ్రీనివాస్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ధర్మగడ్డలో..

ధర్మగడ్డతండా ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానికుడు నల్ల యాదగిరి క్రీడా యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జోగు వరప్రసాద్, జీపీ కార్యదర్శి అనిల్, కారోబార్ సైదులునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

పాలకుర్తి: మండలంలోని చెన్నూరు జెడ్పీ స్కూల్‌లో పల్లగొండ ఉమారాణి అందించిన స్పోర్ట్స్ కిట్‌ను హెచ్‌ఎం పుస్కూరి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శ్రీనివాస్ గుప్తా, శోభ, శ్రీహరి, శ్రీష్మ రాణి, మేరి, ప్రతిభ, వకుల, వెంకటేష్, అశోక్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దుర్గామాత ఆలయ భూమిని రక్షించాలి

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న దుర్గామాత ఆలయ భూమిని రక్షించాలని మండల అఖిల పక్ష నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామానుజాచారిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. మాజీ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, నల్లగోని బాలకిషన్‌గౌడ్, కొండి వెంకట్‌రెడ్డి, దొంతుల చంద్రమౌళి, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఖిలాషాపూర్‌లో ఒకరికి డెంగీ

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్‌లో ఓ మహిళ డెంగీ బారిన పడింది. నాలుగు రోజులుగా జ్వరం బారిన పడటంతో సాధారణ జ్వరంగా బావించి కుటుంబ సభ్యులు స్థానిక ఆర్‌ఎంపీ వద్ద వైద్యం చేయించినా ఫలితం లేక పోయింది. జ్వరం తీవ్రత నేపథ్యంలో జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్య పరీక్షల్లో గురువారం డెంగీ అని నిర్ధారణ అయింది. పంచాయతీ అధికారులు సత్వరం చర్యలు తీసుకొని జ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అభివృద్ధికి పాటుపడాలి

బచ్చన్నపేట: మండల అభివృద్ధి అధికారులు పాటుపడాలని, అందుకు తమ వంతు సాయం అందిస్తామని ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనుకయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నూతన ఎంపీడీఓ మమతాబాయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని బానాజీపేట గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకురాలు ఊడ్గుల లింగమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నాయకులు బానాజీపేటకు చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూల మాలలతో నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. యాదగిరి, ఎల్లయ్య, మల్లేశం, జయమ్మ, ఎల్లయ్య ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఒకరిది.. ఫైన్ మరొకరికి

చిల్పూరు: ఈనెల 16వ తేదీన కాజీపేటలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకుంటే ఆగకుండా వెళ్లారు. దీంతో బైక్‌ను ఫోటో తీసిన పోలీసులు ఫైన్‌ను మరొకరికి పంపారు ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలు.. ఈనెల 16వ తేదీన కాజీపేటలో ఏపీ 36 ఏయూ 3591 నంబర్ ద్విచక్ర వాహనంపై ఇద్దరు వెళ్తుండగా పోలీసులు బైక్ నంబర్ సరిగా లేక పోవడంతో అడ్డుకోవడానికి ప్రయత్నించారు. వారు ఆపకుండా వెళ్లడంతో ఫొటో తీశారు. అనంతరం ఫైన్‌ను మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన సాదం రమేశ్ సెల్ నంబర్‌కు రూ. 235 చెల్లించాలని గురువారం ఉదయం మెసేజ్ పంపారు. దీంతో ఖంగుతిన్న రమేశ్ పోలీసులు పంపిన బైక్ ఫొటో పరిశీలించగా అతనిది స్పెండర్ ప్లస్ రెడ్ కలర్ బైక్ కాగా వారిది బ్లాకలర్. తాను ఎన్నడూ ద్విచక్ర వాహనంపై కాజీపేటకు వెళ్లలేదని ఫైన్ ఎలా తనకు పంపారని, పోలీసులే సరిదిద్దాలని కోరారు.

ప్రత్యేక వైద్యుల వైద్యచికిత్సలు షురూ

దేవరుప్పుల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారిసశక్తి పరివార్ పథకం కింద ప్రత్యేక వైద్యులచే చికిత్సలు కొనసాగుతున్నాయి. గురువారం పీహెచ్‌సీలో జనగామ ఏరియా ఆస్పత్రి జనరల్ మెడిసన్ వైద్యులు శివతేజ 95 మందికి వైద్య చికిత్సలు చేశారు.

కెనాల్ భూసేకరణ కోసం చర్యలు

దేవరుప్పుల: సాగునీటి కెనాల్ కోసం భూసేకరణ కోసం చర్యలు చేపడుతామని తహసీల్దార్ ఆడెపు అండాలు అన్నారు. గురువారం మండలంలోని ధర్మాపురం పరిధి లాకావత్ తండా ఏరియాలో కెనాల్ కాల్వ కోసం కావాల్సిన వ్యవసాయ భూమి రైతులతో ఆమె మాట్లాడారు.

రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక



అక్షయ

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎ.అక్షయ రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ స్వప్న, వ్యాయమ ఉపాధ్యాయురాలు టి.మహాలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22, 23, 24 తేదీల్లో మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు మండలకేంద్రంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

పల్లగుట్ట విద్యార్థిని..



చిత్ర

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బోనాల చిత్ర రాష్ట్ర స్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎల్లంభట్ల విజయ్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ దేవ్‌సింగ్ తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో చిత్రను చిల్పూరు ఆలయ ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్‌రావు, కార్యదర్శి బాపునాయక్, చిర్ర నాగరాజు, డాక్టర్ చిర్ర సుమన్‌తోపాటు తదితరులు అభినందించారు.

ఎట్టకేలకు రైల్వే గేటు తెరిచారు

- పది రోజుల అనంతరం రాకపోకలు షురూ

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ రైల్వే ట్రాక్ వద్ద గేట్ ఎట్టకేలకు తెరిచారు. పది రోజులు గేటు మూసి ఉండగా గురువారం సికింద్రాబాద్‌లో రైల్వే డీఆర్‌ఎం ప్రజ్వల్ కేశవ్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగిడి నర్సింహారెడ్డి, గొట్టం భాస్కర్ రెడ్డి కలిశారు. గేటు మూసి ఉండటంతో ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, మాధారం, లక్ష్మీతండా తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయన దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ సాయంత్రానికి గేటు తెరిచింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు యథావిధిగా కొనసాగాయి. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌కు వెళ్లి రైల్వే ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేసి గేటు తెరిచేలా కృషి చేసిన భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డిలకు అయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



రైల్వే డీఆర్‌ఎంకు వినతి పత్రం అందజేస్తున్న నర్సింహారెడ్డి, భాస్కర్‌రెడ్డి

సాయుధ పోరాట ఉత్సవాలు విజయవంతం

- సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



మాట్లాడుతున్న మోకు కనకారెడ్డి

జనగామ రూరల్: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేసేందుకు నిర్వహించిన ఉత్సవాలు విజయవంతం అయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 1 నుంచి 17వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. బుధవారం నిర్వహించిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన పార్టీ కార్యకర్తలకు, అభిమానులు, సానుభూతిపరులు, అభ్యుదయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యురాలు అహల్య, బూడిద గోపి, జోగు ప్రకాష్ ,సురేష్ నాయక్, ఒద్య నాయక్ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి



పంటల క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులు

నర్మెట: సాగులో సకాలంలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఆర్‌ఎస్ వరంగల్ శాస్త్రవేత్త శ్రవణ్ కుమార్ అన్నారు. గత నెలలో క్యుఎస్‌ఈవీలో భాగంగా రైతులకు పంపిణీ చేసిన విత్తన క్షేత్రాలను గురువారం పరిశీలించిన ఆయన మాట్లాడారు. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని, పత్తి, వరి సాగుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. క్షేత్ర పరిశీలనలో మండల వ్యవసాయాధికారి కరుణాకర్ రెడ్డి, ఏఈఓలు కన్నయ్య, సుంకరి జగదీష్, రైతులు తిరుపతి రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానం పొందిన ఉపాధ్యాయులతో తహసీల్దార్

చిల్పూరు: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం మండల విద్యాధికారి దాసరి గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ విజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయులు ఒడిదుడుకులను తట్టుకుంటూ విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నారని అన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్నపెండ్యాల, పల్లగుట్ట కాంప్లెక్స్ హెచ్‌ఎంలు గుడిమల్ల సంపత్‌కుమార్, ఎల్లంబట్ల విజయ్‌కుమార్, శ్రీనివాస్, వినయ్‌కుమార్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మంజునాథ్‌కు అవార్డు



కళాకారులతో మంజునాథ్

చిల్పూరు: చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గజవెల్లి మంజునాథ్ నృత్య ప్రదర్శనలో అవార్డు అందుకున్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించిన వేడుకల్లో జానపద కళారూపాల ప్రదర్శనకు మంజునాథ్ బృందం ఎంపికైంది. ఈ సందర్భంగా బంజార, మాధురి నృత్య ప్రదర్శన నిర్వహించగా రాత్రి అవార్డు అందుకున్నారు.

కొనసాగుతున్న యూరియా కష్టాలు



క్యూలో ఇబ్బంది పడుతున్న రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. కేవలం ఒక్క బస్తా యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారు. ఈ క్రమంలో గురువారం స్టేషన్ ఘన్‌పూర్ ఆగ్రోస్ సెంటర్, హాకా సెంటర్‌కు యూరియా స్టాక్ రాగా రైతులు ఉదయం వరకే పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. యూరియా స్టాక్ తక్కువగా ఉండటం, రైతులు అధిక సంఖ్యలో రాగా ఏఓ చంద్రన్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు మధ్య రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. కాగా యూరియా బస్తాలు దొరకని రైతులు నిరాశగా వెనుదిరిగారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మండుటెండలో క్యూలలో నిల్చున్నా ఒక్క యూరియా బస్తా దొరకడం లేదని, రైతుల సమస్యలు అధికారులు, పాలకులకు పట్టడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రైతులకు సరిపడా యూరియా బస్తాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



బచ్చన్నపేట: ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ మమతాబాయి తదితరులు



జనగామ రూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న బనుకశివరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు



చిల్పూరు: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కార్యదర్శి లింగయ్య

నర్మెట: పరిశుభ్రత–పచ్చదనంతోనే సంపూర్ణ ఆరోగ్యానికి పునాదులు పడతాయని మెరుగు రామరాజు, కార్యదర్శి ఎదునూరి సుజాత అన్నారు. స్వచ్ఛతాహీ సేవా–2025 కార్యక్రమంలో భాగంగా గురువారం బొమ్మకూర్‌లో విద్యార్థులు, జీపీ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి ర్యాలీ అనంతరం పాఠశాలలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఉపాధ్యయయులు కృష్ణవేణి, అంకం రాజ్‌కిరణ్, ఆరోగ్య మేరి పాల్గొని పారిశుద్ధ్య సిబ్బంది మంజ్యా నాయక్, యాదయ్య, వెంకటయ్య, సిద్దయ్య, చిలుకమ్మలను శాలువాలతో సన్మానించారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట: అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ మమతాబాయి అన్నారు. గురువారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే గ్రామాల్లో ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

చిల్పూరు: పరిసరాల శుభ్రత అనేది ఇక నుంచి అందరి బాధ్యత అని లింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సముద్రాల శ్రీదేవి అన్నారు. లింగంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా జీపీ కార్యదర్శి చుక్క లింగయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. ఉపాధ్యాయులు శంకరాచారి, ప్రసన్నకుమార్, భిక్షపతి, రాంబాబు, సమత, ఫాతిమా, సోమయ్య, శివకుమార్, కారోబార్ నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు.

చిన్నపెండ్యాలలో బీజేపీ ఆధ్వర్యంలో..

చిన్నపెండ్యాల గ్రామంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీసేవా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని చొరవతోనే ఆర్థికాభివృద్ధి

జనగామ రూరల్: ప్రధాని నరేంద్ర మోదీ చొరవతోనే దేశం అన్ని రంగాల్లో ఆర్థికాభివృద్ధి సాధిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ అన్నారు. గురువారం పట్టణ అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా పక్షంలో భాగంగా స్థానిక ఏరియా ఆస్పత్రిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర నాయకులు శివరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య, పవన్ శర్మ, రవి రాజా, చంద్రయ్య, జగదీష్, హరీష్ రమేష్, రాజు, పాల్గొన్నారు.

షామీర్‌పేటలో..

పరిసరాలు పరిశుభ్రతోనే అరోగ్యంగా ఉంటారని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ అన్నారు. మండలంలోని షామీర్‌పేట గ్రామంలో స్థానిక ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చారగొండ కృష్ణ రెడ్డి, చలపతి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



నర్మెట: బొమ్మకూర్‌లో..




జనగామ రూరల్: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో రమేశ్, నాయకులు

దేవాలయంలో..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని పాటిమీది ఆంజనేయస్వామి ఆలయంలో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆలయ పరిసరాల్లో చెత్తను తొలిగించారు. కార్యక్రమంలో దుంపల సంపత్, మారం రవికుమార్, దేవరాజు, సోమేశ్వర్, పబ్బా సంతోష్ పాల్గొన్నారు.

అంగడి వేలం వాయిదా



లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట కోదండ రామస్వామి అంగడి వేలం సరైన పాట రాకపోవడంతో వచ్చే నెల 15వ తేదీకి వాయిదా చేసినట్లు ఈఓ లక్ష్మీప్రసన్న తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నవాబుపేట అంగడి హక్కు కోసం వేలం పాట నిర్వహించగా గత ఏడాది రూ.84లక్షల ఆదాయం వచ్చిన అంగడికి ఈసారి వేలం పాటలో కేవలం రూ.26,66,666లు రావడంతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

బీఆర్‌ఎస్ పోస్టుకార్డుల ఉద్యమం



కడియం అడ్రస్‌కు పోస్టు చేస్తున్న పోస్టుకార్డులను చూపిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన పదవికి రాజీనామా చేయాలని ఘన్‌పూర్ మండల బీఆర్‌ఎస్ శ్రేణులు వినూత్న రీతిలో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ మేరకు మండలంలోని పలువురు బీఆర్‌ఎస్ నాయకులు స్వయంగా హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం నివాస అడ్రస్‌కు చేరేలా పోస్టుకార్డులను గురువారం పోస్టు చేశారు. ఈ సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదుట బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కనకం గణేష్ మాట్లాడారు. పెసరు సారయ్య, తాటికొండ సురేష్, బంగ్లా శ్రీను, మారెపల్లి ప్రసాద్, ఒగ్గు రాజు, గుండె మల్లేష్, పార్శి రంగారావు, గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.